


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 28 జనవరి 2026 6 పేజీలు






## నేటి నుండి మేడారం సమ్మక్క-సారలమ్మ

# మహాజాతర ప్రారంభం




- నేడు గద్దెపై కొలువుతీరనున్న సారలమ్మ
- గురువారం గద్దెపైకి రానున్న సమ్మక్క తల్లి
- శుక్రవారం మొక్కలు చెల్లింపులు
- శనివారం వన ప్రవేశంతో జాతర పూర్తి
- తెలంగాణ కుంభమేళకు తరలివస్తున్న కోట్లాది భక్తులు
- జనవరి 28 నుంచి 31 వరకు వైభవంగా మహాజాతర
- గ్రామాల్లోనూ సమ్మక్క-సారలమ్మ జాతర సందడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నేటి నుంచి ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర ప్రారంభమవుతుంది. ఆదివాసీ సంస్కృతి, త్యాగపరంపరలకు ప్రతీకగా నిలిచిన ఈ మహాజాతర జనవరి 28 నుంచి 31 వరకు వైభవంగా జరగనుంది. మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మ ప్రతిరూపమైన కుంకుమ భరిణెను మేడారం గద్దెలకు తీసుకురావడంతో జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. రెండో రోజున చిలకలగుట్ట అటవీ ప్రాంతం నుంచి సమ్మక్క ప్రతిరూపాన్ని గద్దెలపైకి తీసుకురావడం జాతరలో అత్యంత ప్రధాన ఘట్టంగా భావిస్తారు. ఈ ఘట్టాన్ని తిలకించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

2లో





## మోగిన మున్సిపల్ నగారా..

### - మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 రెండో సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ మేరకు నామినేషన్ల నుంచి ఓట్ల లెక్కింపు వరకు కీలక తేదీలను ప్రకటించింది.

**ముఖ్య తేదీలు ఇవే:**

**ఎన్నికల నోటిఫికేషన్ జారీ:** 28-01-2026 (బుధవారం)

**నామినేషన్ల స్వీకరణ:** 28-01-2026 నుండి ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు

**నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ:** 30-01-2026 (శుక్రవారం) సా.5.00 గంటల వరకు

**నామినేషన్ల పరిశీలన:** 31-01-2026 (శనివారం) ఉదయం 11.00 గంటల నుంచి

**చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా:** 31-01-2026

**నామినేషన్ తిరస్కరణపై అప్పీల్:** 01-02-2026 (ఆదివారం) సా.5.00 గంటల వరకు

**అప్పీల్స్ పరిష్కారం:** 02-02-2026 (సోమవారం)

**నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ:** 03-02-2026 (మంగళవారం) సా.3.00 గంటల వరకు

**తుది అభ్యర్థుల జాబితా విడుదల:** 03-02-2026

**పోలింగ్ తేదీ:** 11-02-2026 (బుధవారం) ఉదయం 7.00 నుంచి సాయంత్రం 5.00 వరకు

**రీ-పోల్ (అవసరమైతే):** 12-02-2026 (గురువారం)

**ఓట్ల లెక్కింపు:** 13-02-2026 (శుక్రవారం) ఉదయం 8.00 గంటల నుంచి

**ఫలితాల ప్రకటన:** ఓట్ల లెక్కింపు పూర్తైన వెంటనే ఈ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని విడుదల చేశారు.

### కస్తూర్బా బాలికల విద్యాలయంను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



బోధన్ మండలం అమ్దాపూర్‌లో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన(మిగతా 2లో)



## నేటి నుండే ఎన్నికల నిబంధనలు వర్తింపు

### - జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసిన నాటి నుండి ఎన్నికల నియమావలి వర్తిస్తుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు --2026రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు-2026(మిగతా 2లో)





# మోగిన నగారా..... అమల్లోకి ఎలక్షన్ కోడ్.

## - నేటి నుండి నామినేషన్ల స్వీకరణ.. - 11వ తేదీన ఎన్నికలు.

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 49 వార్డులకు ఎలక్షన్ నోటిఫికేషన్ రానే వచ్చింది అన్ని వార్డులలో అభ్యర్థులు వాటి టికెట్ల కోసం గతవారం నుండి వెంపర్లాట మొదలైన సందర్భంలో కొందరికి టికెట్స్ పార్టీ తరపున ఓకే కాగా మరికొందరికి ఇంకా ఎటు చెప్పని పరిస్థితుల్లో సందిగ్ధ్ నెలకొంది మరికొందరికి టికెట్ వస్తదా రాదా అని అయోమయంలో ఉన్నారు. పలువార్డుల్లో ఎన్నికల వేడి గత వారం నుండి మొదలు కాగా, ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్తో అభ్యర్థులు పూర్తిస్థాయిలో హోటరుల సమీకరణలో నిమగ్నమయ్యారు. నేటినుండి నామినేషన్లు తదుపరి రోజున స్క్రూట్ ని మరుసటి రోజున విత్ డ్రా ఆపై అభ్యర్థుల పబ్లికేషన్... మూడవ తేదీ నుండి 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల ప్రచారం జరుగును ,11వ తేదీన ఎన్నికలు, 13న ఓట్ల లెక్కింపు. గెలిచిన అభ్యర్థుల ప్రకటన.




## నేటి నుండి మేడారం సమ్మక్క-సారలమ్మ

# మహాజాతర ప్రారంభం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మూడో రోజున భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తమ శక్తికొద్దీ బెల్లం (బంగారం) రూపంలో మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అమ్మవార్లకు బెల్లం సమర్పించడం ప్రత్యేక విశేషంగా నిలుస్తోంది. చివరి రోజున సమ్మక్క-సారలమ్మలు వనప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. ఈ జాతరకు ప్రతి రెండేళ్లకోసారి కోట్లాది మంది భక్తులు హాజరవుతుండటంతో మేడారం అడవులు ఆధ్యాత్మిక సందడితో మారుమోగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తులకు తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేపట్టింది. అమ్మవార్లపై ఉన్న అపార విశ్వాసం, ఆదివాసీ గిరిజనుల త్యాగగాథల స్మృతితో మేడారం మహాజాతర తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక గర్వంగా నిలుస్తోంది.

**- గ్రామాల్లోనూ సమ్మక్క--సారలమ్మ జాతర సందడి**

మేడారం మహాజాతరతో పాటు జిల్లా నలుమూలల గ్రామాల్లో కూడా సమ్మక్క--సారలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మేడారం వెళ్లలేని భక్తుల కోసం అనేక గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా సమ్మక్క--సారలమ్మ గద్దెలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్థానికంగా ప్రతిష్ఠించిన అమ్మవార్లను దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జిల్లావ్యాప్తంగా కనిపిస్తోంది. గ్రామాల్లో కుంకుమ భరిణెల ప్రతిష్ఠ, పసుపు--కుంకుమలతో ప్రత్యేక పూజలు, బెల్లం నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మహిళలు భక్తిగీతాలు పాడుతూ అమ్మవార్లను స్మరించుకుంటూ గద్దెల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఆదివాసీ సంప్రదాయం ప్రకారం డోలు, తుడుములు మోగిస్తూ నృత్యాలు నిర్వహించగా, మరికొన్ని గ్రామాల్లో అన్నదానం, ప్రసాద పంపిణీ చేపట్టారు. “అమ్మవారు మేడారంలోనే కాదు… మా ఊళ్లోనూ ఉంటారు” అనే విశ్వాసంతో గ్రామగ్రామాన జాతరలు నిర్వహించబడుతున్నాయి. ఈ విధంగా మేడారం మహాజాతరతో పాటు జిల్లా స్థాయిలో జరుగుతున్న స్థానిక జాతరలు సమ్మక్క--సారలమ్మ ఆరాధనను ప్రతి గడపకు చేరుస్తున్నాయి. మేడారం జాతర ఒక ప్రాంతీయ పండుగగా కాకుండా సమస్త తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక మహోత్సవంగా రూపాంతరం చెందిందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.



# నేటి నుండే ఎన్నికల నిబంధనలు వర్తింపు

*(మొదటి పేజి తరువాయి)*

నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్ పి లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి అసిస్టెంట్ కలెక్టర్ లోకల్ బాడీస్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది. ఎన్నికల షెడ్యూల్ వివరాలు నామినేషన్ల స్వీకరణ జనవరి 28 నుండి జనవరి 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, నామినేషన్ల పరిశీలన ఈనెల 31 తేదీ శనివారం రోజున జరుగుతుందని అర్హులైన అభ్యర్థుల జాబితా అదేరోజు ప్రకటిస్తారని ఎన్నికల అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 1న అభ్యంతరాలు ఉంటే దరఖాస్తుల స్వీకరిస్తారని వారు తెలిపారు. అభ్యంతరాల సమస్యలను సోమవారం రోజు పరిష్కరించి తుది జాబితా విడుదల చేస్తారని తెలిపారు. నామినేషన్ లో ఉపసంహరణ ఫిబ్రవరి 3న సాయంత్రం మూడు గంటల వరకు అవకాశం ఉందని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. తుది అభ్యర్థుల జాబితా ఫిబ్రవరి 3న సాయంత్రం వరకు ప్రకటిస్తారన్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరుగుతుందని ఉదయం ఏడు నుండి సాయంత్రం 5 గంటలకు ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 13న ఉదయం నుండి ప్రారంభం అవుతుందని అదే రోజు గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చింది.ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం విజయ మేరీ పాఠశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఇతర అధికారులతో డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా, అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిపోలింగ్ కు ఆస్కారం ఉండకూడదని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ విఠల్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

కలెక్టర్, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని, విద్యార్థినులను వారి తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని హితవు పలికారు. తరచూ ఇంటికి వెళ్ళే బాలికల విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు పదేపదే ఎందుకు వెళ్తున్నారు అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ఇటీవలే బాన్సువాడ మండలం బోర్లం ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన సంగీత అనే 8వ తరగతి విద్యార్థిని నిర్వాహకుల అజాగ్రత్త వల్ల ప్రమాదం బారిన పడి మృతి చెందిందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా సంఘటనలకు ఆస్కారం లేకుండా బాలికల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అంతకుముందు 8వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాకెట్లు అందించారు. చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కాగా, పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణం జరిపించాలని, ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చి వేయించాలని, విద్యుత్ వైరింగ్ సరి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు. వంటగది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఎంఈఓ నాగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తదితరులు ఉన్నారు.

## ఇసుక వేలం పాట నిర్వహణ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని గత 15 రోజుల క్రితం అనుమతులు లేని పట్టుబడిన ఇసుకను సీజ్ చేసిన అధికారులు అట్టి ఇసుక డంపులకు వేలం పాటను నిర్వహించారు. స్థానిక వేల్పూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఇట్టి వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో సుమారు 25 మంది పాల్గొనగా అరే రాజేందర్ కుకునూరు వాసి ఒక్క ట్రాక్టర్ ఇసుక 1200 రూపాయలకు దక్కించుకున్నారు. నిబంధనల ప్రకారం ఇసుకను వేలం పూర్తి చేసినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ స్వాతి, జూనియర్ అసిస్టెంట్ మహేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# 35 యేండ్లుగా నరేంద్ర స్మారక పోటీలు నిర్వహించటం అభినందీయం

**- డాక్టర్ జలగం తిరుపతి రావు**

**సూర్య ఇందూర్**



విధి నిర్వహణలో జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర ఆకస్మికంగా మరణించి 35 యేండ్లు గడుస్తున్న ఆయనను గుర్తు పెట్టుకుని జర్నలిస్టులు నరేంద్ర స్మారక క్రీడా పోటీలు నిర్వహించటం అభినం దీయమని ప్రముఖ వైద్యుడు జలగం తిరుపతి రావు అన్నారు. నరేంద్ర మెమోరియల్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్ లో మంగళవారం జర్నలిస్టులకు షటిల్ టోర్నమెంట్ జరిగింది. ఈ పోటీలను ప్రారంభించిన వైద్యుడు తిరుపతిరావు మాట్లాడు తూ అన్నిరకాల వయస్సుల గల జర్నలిస్టులు, వైద్యులు, అధికారులు అన్నిరంగాల్లో నిష్ణాతులైన ఉన్నారు. ఎంత వయస్సు ఉన్న సరే వయస్సు నంబరే తప్పా మనస్సుకు కాదన్నారు. అటువంటి వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ప్రస్తుతం యువత మోబైల్లో గేమ్స్, వీడియో గేమ్స్ కు అలవాటై పోతున్నారు. మైదానంలో ఆడే క్రీడా లను పూర్తిగా మరిచి పోతున్నారు. మైదానంలో ఆడే క్రీడాలతోనే శారీరకంగా, మానసికంగా, ఉత్సహంగా,ఉల్లాసంగా ఉంటుందన్నారు. చాలమంది చదువుతో ఒత్తిడిలకు గురైవుతు న్నారు. అటువంటి వారికి ఆటలు ఆడటం అలవాటు ఉన్నట్లు అయితే ఒత్తిడిలు తగ్గి వారి ఆరోగ్యం మెరుగైతుం దన్నారు. ఇలాంటి క్రీడాలను గత 35 సంవ త్సరాలుగా పాత్రహిస్తున్న మల్లెపూల నరేంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కన్వీనర్, ప్రెస్ క్లబ్ జర్నలిస్టులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి సాయిలు, కన్వీనర్ మల్లెపూల నర్స య్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, ఐజేయూ నాయకులు బొబ్బిలి నర్సయ్య, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు హైమద్ అలీఖాన్, ప్రెస్ క్లబర్ ప్రధాన కార్యదర్శి వాగ్మేరే సుభాష్, కోశాధికారి రాజ్కుమార్, ఆఫీసర్స్ క్లబ్ మేనేజర్ సురేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

**షటిల్ విజేతలు ...**

జర్నలిస్టు నరేంద్ర స్మారకార్థం నిర్వహించిన షటిల్ పోటిల ఫైనల్ మ్యాచ్ లో భానుతేజ, సందీప్ ల పై శ్రీకాంత్, రాజలింగం జట్టు 6 -15 తేడాతో గెలుపొందింది.

## ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందించిన వారికి దక్కిన సత్కారం

**- 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా**


**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎస్పీ చేతుల మీదుగా కామారెడ్డి ప్రభు త్వాసుపత్రిలో మరియు మెడికల్ కాలేజ్ వైద్యులకు రోగు లకు మెరుగైన సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవ సం దర్భంగా సత్కరించడం జరిగింది. జిజిహెచ్ కామారెడ్డి డాక్టర్ చందారి సంతోష్ ఆర్ ఎం ఓ . సిహెచ్ సత్యనారాయణ ఏవో . రుక్సానా బేగం ఆఫీస్ సూపర్నెంట్ . ఏం లింగయ్య చీఫ్ ఫార్మసిస్ట్. కృష్ణ సోనియా సీని యర్ నర్సింగ్ ఆఫీసర్ ఎన్ అసిత ఫోర్టున నర్సింగ్ స్టాఫ్ . పి విజయ్ కుమార్ నర్సింగ్ స్టాప్. అశ్విని ల్యాబ్ అటెండర్.భగత్ కృష్ణ డాటా ఎంట్రీ ఆఫీసర్ . రాజేష్ శానిటైజర్ సూపర్వైజర్ సత్కారం దక్కించుకున్నవారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమకం

**సూర్య కామారెడ్డి టౌన్**



బీర్కూరు మండలం బీర్కూర్ గ్రామానికి చెందిన డోంగ్లి శ్రీనివాస్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిం చారు. పార్టీ వ్యవస్థాపకు లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ సుధ గాని హరి శంకర్ గౌడ్. మరియు నిజామాబాద్ ఉ కామారెడ్డి జిల్లాల ఇంచార్జ్ మరియు తెలంగాణ రాజాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి హనుమండ్లు. మరియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ తాహిర్ గారు. డోంగ్లి శ్రీనివాస్ గారిని నియమించడం జరిగింది.

**డోంగ్లి శ్రీనివాస్ మాట్లాడుతూ -**

తనపై నమ్మకంతో బాధ్యతగా అప్పగించిన పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనుకబడిన వర్గాల హక్కుల కోసం. తీన్మార్ మల్లన్న గారు చేస్తున్న పోరాటం ఆకర్షించింది అన్నారు. తనపై ఈ నమ్మకం ఉంచిన పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర జిల్లా నాయకులతో సూచనలతో కలిసి పని చేస్తానని తెలిపారు.

## మేడారం జాతరకు రూ.3.70 కోట్ల కేంద్ర నిధులు

**-భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



మేడారం మహా జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ 3.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు నాగిరెడ్డి పెట్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత సంతరించు కుంది. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరలో వనదేవతలను దర్శించుకు నేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు కోట్ల సంఖ్యలో తరలివ స్తారన్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో రూ 3.70 కోట్లు నిధులను కేంద్ర పర్యాటక మంత్రి త్వశాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా మంజూరు చేశారన్నారు.జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుం డటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం గా ఈ నిధులను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. 2026 జనవరి 28 నేటి నుంచి ఈనెల 31 వరకు జరిగే ఈ జాతరకు దాదాపు 3 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకా రంతో మేడారం జాతర ఈసారి మరింత వైభవంగా, సౌకర్యవంతంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు.

## అభివృద్ధిలో భాగంగా మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యను పరిష్కరించేందుకై పెద్ద మురికి కాల్వను శుభ్రం చేయించి నట్లు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు, సర్పంచ్ లచ్చ వార్ సుహాసిని నితిన్ తెలిపారు.మంగళవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల హనుమాన్ ఆలయం వద్ద గల పెద్ద మురికి కాలువను చెరువు వరకు జెసిపి సహాయంతో శుభ్రం చేయించినట్లు సర్పంచ్ తెలి పారు. గత ప్రభుత్వంలో చేయని అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభు త్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతు ందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నితిన్, గంగాధర్, రాజు, అశోక్, అనిల్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ, గ్రామ కమిటీ అధ్యక్షులు కంఠం గంగారం, గ్రామస్తులు సాయిలు, దేవిలాల్,లక్ష్మణ్, భూమయ్య తదితరులు ఉన్నారు.

## పీఆర్టియు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**సూర్య మాక్లూర్**



ఇటీవలే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ఎంఆర్సీ మెసెంజర్ సంజీవ్ కుటుంబానికి డీఈవో అశోక్,పీఆర్టియు అధ్యక్షుడు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో సంజీవ్ తల్లికి 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ,జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కిషన్ రెడ్డి,అమ్రాద్ ప్రధానోపా ధ్యాయులు సురేష్, గ్రామస్తులు రమణ రావు,హైమద్, నర్సగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షుడిగా చింత గారి శ్రీనివాస్ గుప్త

**సూర్య కామారెడ్డి టౌన్**




వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కామారెడ్డి గ్రేటర్లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా చింతగారి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శిగా తాటిపల్లి సునీల్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా డా. విశ్వనాథ్ శ్రీనివాస్, గవర్నర్ నరాల శ్రీనివాస్ గౌరవ అతిథిగా గట్టు రాణి, వాసవి వాయిస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, రీజియన్ చైర్ పర్సన్ మోటూరి శ్రీకాంత్, జోన్ చైర్ పర్సన్ గా గర్వల్లి శ్రీధర్ ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం తర్వాత వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంచారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిస్వార్థ సేవలతో, ముఖ్యంగా వైశ్య జాతి ఉన్నతికి, సమాజంలో వారి గౌరవాన్ని పెంచడానికి సత్సంకల్పంతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతోంది.

## కార్ డీలర్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**- అధ్యక్షునిగా పండ్ల అనిల్**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సెకండ్ హ్యాండ్ కార్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పండ్ల అనిల్, ఉపాధ్యక్షులు మద్దే రాజు, కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ ఎండి ఖాదర్, కోశాధికారి తుమ్మ సుధాకర్, తేలు నర్సింలు, సలహాదారులుగా బావుగే శశాంక్, శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షు డు పండ్ల అనిల్ మాట్లాడుతూ కార్ డీలర్లకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించడం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్ డీలర్స్ కే,సంపత్ కుమార్, కుతుబుద్దీన్, చెరుకు శ్రీను, సర్వేశ్, జగన్, పటేల్ రాజు, బుస శ్రీనివాస్, కరీం, శ్రీకాంత్ గౌడ్, అప్జల్, ఓగ్గు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ సౌమ్యకు డా. కవితా రెడ్డి పరామర్శ

**సూర్య ఇందుర్**



హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టే బుల్ సౌమ్యను ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ - హెల్త్ స్టేట్ హెడ్ డా. కవితా రెడ్డి పరామర్శి ంచారు.ఈ సందర్భంగా ఆమె సౌమ్య ఆరోగ్య పరిస్థితిపై చికిత్స అందిస్తున్న వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తు న్న వైద్య చికిత్స పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, అవసరమైన అన్ని సహాయా లు అందించాలని వైద్యులను కోరారు. అనంతరం కానిస్టేబుల్ సౌమ్య తల్లి దండ్రులను కలసి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. సౌమ్య త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షి ంచారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.సేవా భావంతో ప్రజలకు భద్రత కల్పించే పోలీస్ సిబ్బంది కి ఇలాంటి సందర్భాల్లో సమాజం అండగా ఉండాల్సిన అవసరం ఉందని డా. కవితా రెడ్డి పేర్కొన్నారు.

## పచ్చల నడుకులలో చెరువుల పరిశీలన

**సూర్య వేల్పూర్**



మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసేందుకు గాను పచ్చలనడుకుడ గ్రామంలో చెరువు కట్టలను పెద్ద చెరువు బుడుగు చెరువు మాటు కాలువ గైడ్వాల్సను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేశారు. సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇట్టి చెరువుల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు .ఎస్సీ మిర్జా నాసిర్ హుస్సేన్, భాను ప్రకాష్ ,డి ఈ మహేష్ ఏఈ ప్రదీప్ రెడ్డి లు పరిశీలించి ట్యాంకు బండి ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలన చేశారు. పరిశీలన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. వీరి వెంట కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, కార్యకర్తలు ఘటవుతల నరసారెడ్డి, లింగేశ్వర్, అలీముద్దీన్ ,కృపాల్, చిన్న ముత్తన్న, నెహ్రూ, అమీర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సదానంద్ గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# సంగీత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

## - వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

**సూర్య బాన్సువాడ**



బోర్లం గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని సంగీత కుటుంబానికి 50 లక్ష లు నష్ట పరిహారం చెల్లించాలని విద్యార్థి సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు.మంగళవారంబాన్సువాడ పట్టణంలో ఉన్న ఆర్ఎన్‌బీ అతిథిగృహంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేక రుల సమా వేశంనిర్వహించారు సమావేశంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మాట్లాడుతూ బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో ని బాలికల గురుకుల పాఠ శాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీత మృతి చెందిన ఘటనకు నేటికి మూడు రోజులు గడిచి నా, సంబంధిత పాఠశాల ప్రధానో పాధ్యాయురా లు సునీతను అదుపులోకి తీసుకోక పోవడం అత్యంత శోచనీయమనిఅన్నారు. విద్యార్థిని సంగీతనుప్రధానోపాధ్యాయురాలు సునీత తన వ్యక్తిగత పనులకోసం ఉపయోగించుకోవడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని,ఒక నిండు ప్రాణం కోల్పో యిందనిఆరోపించారు.ఈ ఘటన కు పూర్తి బాధ్య త వహిస్తూ ప్రధానోపాధ్యాయు రాలు సునీత విద్యార్థిని కుటుంబానికి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగాప్రభుత్వం వెంటనే విద్యార్థిని కుటుం బంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.సునీతపై నేర కేసులునమోదు చేసి, మోసం కేసులతో పాటు బెయిల్ లభించని నిబం ధనల కింద కేసులు పెట్టి జైలుకు పంపించాలని, శాశ్వతం గాప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాల ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పట్టించుకోకపోతే విద్యార్థిసంఘాలఆధ్వర్యంలోప్రధానోపాధ్యాయురా లి నివా సాన్ని ముట్టడించడంతో పా టు,పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలోఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రఘురాం నాయక్,తెలంగాణ స్టూడెంట్స్ ప్రోగ్రెసివ్ సంఘం జిల్లాఅధ్యక్షులుమావురంశ్రీకాంత్,డెమోక్రటికస్టూడె ంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్,నాయకులు కుషాల్, రమేష్, మైపాల్, సుభోద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సెల్ ఫోన్లను దూరం పెట్టాలి

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు సెల్ ఫోన్ ల నుండి దూరంగా ఉంచాల ని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో జిల్లాలోని రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామానికి చెందిన కాకతీయ సౌండ్ బాక్స్ టెక్నాలజీస్ అధినేత రాజిరెడ్డి, చెస్ క్లబ్ ఫౌండర్ చైర్మన్ కోదాడి సుధీర్ లు విద్యార్థుల కోసం అందించిన చెస్ బోర్డులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లకు సెల్ ఫోన్ ల నుండి దూరం చేయాలనే ఉద్దేశంతో పాటు విద్యార్థుల కు మేధోశక్తి కలిగే చదరంగం వల్ల ఉపయోగం ఉంటుందని, చెస్ బోర్డులను ప్రభుత్వ పాఠశాలలకు అందించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎస్సై ఆంజనేయులు, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, సైన్స్ ఉపాధ్యాయుడు సిద్ధిరామిరెడ్డి, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్, పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు తమ్మల రాజు సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతే లక్ష్యంగా ఏకల్ అభియాన్ సేవా బాట

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని అయ్యప్ప సన్నిధాన ంలో ఏకల్ అభియాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆచార్యుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళ వారం ప్రారంభ మైంది. ఈ కార్యక్రమాన్ని ఏకల్ అభియాన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల రాజులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకల్ అభియాన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతా ల్లోని పేదలు, గిరిజను లకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో అక్షరా స్యతను పెంపొం దించి, పేదరిక నిర్మూలన సాధించడమే ఏకల్ అభియాన్ ప్రధాన లక్ష్యమని అన్నారు.2020 నాటికి దేశవ్యాప్తంగా ఏకల్ అభియాన్ ద్వారా 1,02,753 పాఠశాలలు నిర్వహించబడుతున్నాయని ఆయనవెల్లడిం చారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న కార్యకర్తల సేవలు దేశ సైనికుల సేవలతో సమాన మనికొనియాడారు. కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు సత్యనారాయణ, వెంకట్రావు,ఏకల్ అభియాన్ పాఠశాల ప్రముఖులు రమా దేవి, అంజ య్య, భారతి, రాచప్ప, నర్సింలు,ఏకల్ అభియాన్ బాధ్యులు నటరాజ్, పవిత్ర, అరవింద్, మల్లికార్జున్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమాకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి

**సూర్య బోధన్**



జర్నలిస్ట్ ఉమాకాంత్ కుటుంబాన్ని బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా పరామర్శించా రు. ఉమాకాంత్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉమాకాంత్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఏరాజ్ పల్లి సర్పంచ్ దాస్ గౌడ్, ఉప సర్పంచ్ పవన్ కుమార్ గ్రామస్తులు ఉన్నారు.

# ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వ ం వి బి జి రామ్ జి తో బిల్లులను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుట్టి నడిపి నాగన్న, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పార్వతి రాజేశ్వర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం రెంజల్ మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసిల్దార్ శ్రవణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇస్తామని చెప్పి యాస ంగి పంటలు వేసిన నెలలు గడుస్తున్నప్పటికీ, రైతు భరోసా ఇవ్వకపోవడం సరికాదని, ప్రభుత్వం ఆశలు చూపుతూ రైతులను నట్టేట ముంచుతున్నా రని, రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, వి బి జి రాం జీ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని, రోజువారి కూలీలను ఒకరికి 600 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రెంజల్ మండల నాయకులు మిద్దె పెద్దులు,గోపాల్, పోశెట్టి, గంగారెడ్డి, పోశెట్టి ఎర్రన్న, నాగంజల తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

**సూర్య మోపాల్**

ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా శిరస్త్రాణం ధరించాలని ఎంవీఐ శృతి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా మోపాల్ మండల్ కంజర గ్రామంలోని మహాత్మా జ్యోతి పూలె బాలుర గురుకుల పాఠశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకుంటే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలకు ముప్పు తప్పే అవకాశం ఉంటుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరంగా వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు ఎదురవుతాయాన్నారు. కార్యక్రమంలో ఎంవీఐలు వాసుకి, పవన్ కళ్యాణ్, సాగర్, పాఠశాల ప్రిన్సిపాల్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మహోత్సవాలు

**సూర్య బీబీపేట**




మండలం లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. రోజువారీ జీవితంలో రోడ్డు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలకు దారి తీసే నిర్లక్ష్యపు అలవాట్లు మరియు వాటిని ఎలా నివారించవచ్చో స్పష్టంగా అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా రోడ్డు పై నడిచేటప్పుడు ఏ వైపు నడవాలి, ఫుట్‌పాత్ లేనప్పుడు రోడ్డు ఎడమ వైపునే నడవాల్సిన అవసరం, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ మరియు సీట్?బెల్ట్?లు ప్రమాద సమయంలో ప్రాణాలను ఎలా కాపాడుతాయో ఉదాహరణలతో సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఫయాజ్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లైన్ మెన్ కు సన్మానం

**సూర్య -నవీపేట్**



మండలంలో గల పోతంగల్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న బానావత్ సంతోష్ సేవలను గుర్తించి సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ లైన్ మెన్ గా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. ఉత్తమ లైన్ మెన్ అవార్డు, ప్రశంస పత్రం అందుకున్న బానావత్ సంతోష్ ను సెక్షన్ ఆఫీస్ పరిధిలో గల ఉద్యోగులతో కలిసి స్థానిక ఏడిఈ ప్రశాంత్ రెడ్డి సెక్షన్ ఆఫీస్ ఆవరణలో మంగళవారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కష్టపడి పనిచేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థను అభివృద్ధి పథంలో నడిపేందుకు పాటుపడుతూ మంచి సేవలు అందించిన సంతోష్ కు అభినందనలు తెలిపారు. ఉత్తమ లైన్ మెన్ గా గుర్తింపు పొందిన సంతోష్ కు బాధ్యతలు మరింత పెరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆనంద్ కుమార్, నరేందర్ నాయక్, శంకర్, నాగరాజు, మోహినొద్దీన్, గంగారం తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివో అధ్యక్షులకు శిక్షణ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో



మంగళవారం వివో అధ్యక్షులకు సీనియర్ సీఆర్పీలు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఏపీఎం వినోద్ తెలిపారు.విఓల విధులు, బాధ్యతలు,ఆర్థిక నిర్వహణ, గ్రామ స్థాయిలో సంఘాల నిర్వహణ సమాక్య కార్యక్రమాల అమలు విధానాలపై విపులంగా శిక్షణ ఇచ్చిరన్నారు.ఇట్టి శిక్షనతో విఓ అధ్యక్షులకు నాయకత్వం నైపుణ్యాలు,సామాన్య విధానాలు కార్యచరణ ప్రాణాలకు పై స్పష్టత ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమాల మండల సమాక్య ప్రెసిడెంట్ సులోచన,కార్యదర్శి భీమవ్వ, కోశాధికారి భాగ్యలక్ష్మి,సీసీలు మన్సూర్, గంగారాజం,శ్రావణ్,సంజీవులు,స్వప్న,భాగయ్య, అకౌంటెడ్ నరేందర్,రవి,పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**సూర్య వేల్పూర్**

ప్రతి రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి సాయిరామరాజు సూచించారు. రైతు రిజిస్ట్రీ పూర్తయిన రైతులకే పీఎం కిసాన్, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పంట బీమా, డీబీటీ లాభాలు ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు వెంటనే ఆధార్ లింక్ మొబైల్ నంబర్ తో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. లేదా మీసేవ కేంద్రాల్లో కూడా సంప్రదించి చేసుకోవాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

**-జిల్లా ఇన్చార్జి లక్ష్మీనరసగౌడ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ కామారెడ్డి జిల్లా ఇన్ చార్జి లక్ష్మీ నర్సాగౌడ్ తెలిపారు. మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జనసేన పార్టీ చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలంగాణలో జనసేన



పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. కామారెడ్డి మున్సిపల్ లో మెజారిటీ వార్డుల్లో జనసేన పోటీలో ఉంటుందని.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లకు గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. వార్డుల్లో సమస్యలు తెలుసుకుని మేనిఫెస్టో తయారు చేస్తామని తెలిపారు. కొండగట్టుకు పవన్ కళ్యాణ్ విరాళం ప్రకటించిన తర్వాత తెలంగాణలో పార్టీకి బలం పెరిగిందని, జనసేన పార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో 9 వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తయిందని, పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకుని పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి షాకులు తగులుతున్నాయని, ఆ పార్టీల నుంచి జనసేనలోకి వలసలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కామారెడ్డిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, రవి, శరత్, మల్లేశం, జీవన్, దినేష్ పాల్గొన్నారు.

## కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో పోలీసుల కళాజాత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




దొంగతనాలు ప్రయాణం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ .రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నం.1930 అత్యవసర సమయంలో డైల్ 100. కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ యువత పెడదారి మహిళలు చిన్న పిల్లలపై లైంగిక నేరాల పైపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్,రామంచ తిరుపతి పిసి. ప్రభాకర్.సాయిలుపాటల మాటల ద్వారా ప్రయాణికులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం చేయడమైనది ఈకార్యక్రమంలో కామారెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ రాజారామ్ . పీసీ. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలి

**-జిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి రఫీ**

**సూర్య , నాగిరెడ్డిపేట్**

ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచార కర్తగా మారి రోడ్డు భద్రతపై తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి రఫీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. విద్యార్థు లు కుటుంబ




సభ్యులకు ప్రాథమిక రహదారి భద్రతా నియమాల పై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని వివరించారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు ప్రోత్సాహకాలను విద్యార్థు లకు వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారి భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసు లోనే రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ కి సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

**- 41 వ సారి రక్తదానం చేసిన రవికుమార్**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ శాఖని మీనా (28) అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో,వారికి కావలసిన రక్తం దొరకకపోవడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్ష్మత్తిని రవికుమార్ మానవతా దృక్పథంతో స్పందించి 41 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రవికుమార్ ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదాన ంతో పాటుగా మూడు నుండి నాలుగు సార్లు తెల్ల రక్త కణాలను అందజే స్తూ ప్రాణదాతగా నిలుస్తున్నారని,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్న రక్తదాత రవికుమార్ అభినందించ డం జరిగింది. ఆపదలో ఉన్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.

### 70వ జూనియర్ జాతీయ బాల్ బ్యాడ్మింటన్

## క్రీడా పోటీలకు ఎంపికైన పండరి

**సూర్య ఇందూర్**



ఈనెల 23 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు డాక్టర్ ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నదత శిబిరంలో ప్రతిభా కనబరిచి ఈనెల 28వ తేదీ నుండి ఫిబ్రవరి 01 వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం సేలం లో జరిగే 70వ జూనియర్ జాతీయ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ,తెలంగాణ జట్టుకు జిల్లా క్రీడాకారుడు పండరి ఎంపిక కావటం జరిగింది. జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికైన పండరి నీ నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రావణ్ రెడ్డి, చైర్మన్ ప్రీమియర్ దేవేందర్ రెడ్డి, పాటర్న్ మానస గణేష్ ,ప్రధాన కార్యదర్శి శ్యాం, వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రెడ్డి, కోశాధికారి రాజేశ్వర్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, కాశిరెడ్డి సునీత , రాజేష్,నిర్వహణ కార్యదర్శి నాగేష్, కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సింగ్ రావు ,కృష్ణమూర్తి , మహేష్,బాల్ బ్యాడ్మింటన్ సంఘం కార్యవర్గ సభ్యులు , సీనియర్ క్రీడాకారులు,అభినందించారు.

## నాయకపోడ్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య మాక్లూర్**



ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో మాక్లూర్ మండల కార్యవర్గాన్ని నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గంగ్ల రామచందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్ను కోవడం జరిగింది.మాక్లూర్ మండల అధ్యక్షులుగా తుమ్మల నర్సయ్యా ,ప్రధాన కార్యదర్శిగా మట్టా చరణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల రవి, ఉపాధ్యక్షులుగా దొడ్డిండ్ల భోజేందర్, సంయుక్త కార్యదర్శిగా కొరికిల దేవేం దర్,కోశాధికారిగా మెట్టు అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల నాయకాపోడు కుల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మట్టా చరణ్ మాట్లాడుతూ నాపై నమ్మ కంతో నన్ను ఎన్నుకున్న సందర్భంగా కుల సభ్యులందికి ప్రత్యేక ధన్యవాద ములు తెలిపారు. నాయకపోడు కుల సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తా నని అన్నారు.అనంతరం కుల సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అంజయ్య,శ్రీనివాస్, కుల సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యం

**సూర్య బాన్సువాడ**



శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ అన్నారు. మంగళవారం బాన్సు వాడ పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహం లో విద్యార్థినిలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పరీక్షా కాలంలో విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదువుకోవా లని, పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనవ్వకుండా ముందస్తుగా సిద్ధమవ్వా లని సూచించారు. టీనేజ్ దశలో వచ్చే ఆకర్షణలకు లోనవ్వకుండా చదు వుపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని చదివితే విజయం తప్పకుండా సొంతమవుతుందని తెలిపారు. ఏవైనా కార ణాల వల్ల చదువులో వెనుకబడిన వారు లేదా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థు లు నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచిం చారు. మొబైల్ వినియోగంపై అధికంగా దృష్టి పెట్టకుండా, మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, సబ్జెక్టుల్లో వచ్చే సందేహాలను ఉపాధ్యా యుల సహాయంతో నివృత్తి చేసుకోవాలని సూచిం చారు. రోజు యోగ, మెడిటేషన్ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభించి చదువులో మరింత ప్రగతి సాధించవ చ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయభారతి, జిల్లా సోషల్ వర్కర్ రాహుల్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు దయానంద్, ఆయేషా రఫత్, సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్, ఆరోగ్య సిబ్బంది లక్ష్మీ, శోభా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ.పార్థ సింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను మంగళవారం ఆర్డీఓ పార్థ సింహారెడ్డి పరిశీలించారు 12 వార్డులకు గాను నాలుగు దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ కు తగిన సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కు సూచించారు ఆయనతోపాటు తాసిల్దార్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ వాసంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**-ఎ ఐ టీ యు సి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా మున్సిపల్ కమిషనర్ కి దేశవ్యాప్త సమ్మె. ఫిబ్రవరి 12 తేదీన జరుగు సమ్మెలు కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కమిషనర్ రాజేందర్ రెడ్డి కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని . కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు చట్టాలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్స్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ కార్మికులకు పని భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు ఫిబ్రవరి 12న జరిగే దేశభక్త సమ్మెను విజయవంతం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో. ఏఐటీయూసీ. అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు. ఎం లక్ష్మణ్. కామారెడ్డి పట్టణ కార్యదర్శి. ఎన్ నర్సింగరావు. నాయకులు . వి. రాజిరెడ్డి జి రాజు ఆర్ లక్ష్మణ్ ఎల్ల రాజు శ్రీధర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ అభివృద్ధి సందేశం

## - బాలాజీ నగర్ తాండాలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల వేళ మంగళవారం ఎల్లారెడ్డి పట్టణం 4వ వార్డు పరిధిలోని బాలాజీ నగర్ తాండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్లి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలైన ప్రజా సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీలు, బస్టాండ్, మినీ ట్యాంక్ బండ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు,



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి తదితర మౌలిక వసతుల అభివృద్ధిని ప్రత్యక్షంగా గుర్తు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. అభివృద్ధిని చూసిన తర్వాతే అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అని ఈ సందర్భంగా ప్రజలను అభ్యర్థించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, భవిష్యత్?లో చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికలను కూడా వివరించారు. ఈ ఇంటింటి ప్రచారానికి బాలాజీ నగర్ తాండా ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పాలనపై విశ్వాసం వ్యక్తమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ గౌడ్, సర్దార్ నాయక్, నీల రవి, లింగం, సాయిరాం తదితరులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు.

## రాజంపేట బాలుర ఉన్నత పాఠశాల కు చేస్ బోర్ధుల అందజేత

**సూర్య రాజంపేట**



చెస్ నెట్వర్క్ కార్యక్రమాలలో భాగంగా సాండ్ బాక్స్ వారి సౌజన్యంతో మంగళవారం రాజంపేట మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సుధీర్ ఆధ్వర్యంలో చెస్ బోర్డులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పూర్ణచందర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో మేధోసంపత్తి పెంపొందాలంటే చెస్ బోర్డు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శనం చేసి సహకరించాలని కోరారు.సంస్థ ప్రతినిధి నారాయణ గుప్తా మాట్లాడుతూ.. విద్యార్థులలో రోజురోజుకు బుద్ధి మాంధాత మరియు శరీర అలసత్వం పెరిగిపోతుందని దీనికి మెదడు చురుకు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు చదరంగం తోడ్పడుతుందని సూచించారు. శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు చదువులకు కాకుండా మొబైల్ ఫోన్లకు, దురలవాట్లకు బానిసలు అవుతున్నారని ఆ జాడ్యాన్ని తొలగించడానికి తాను తన జన్మభూమిలో గల రాబోవు తరాలకు మంచి చేయాలనే సదుద్దేశంతో ఈ చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామ ని తదుపరి రోజుల్లో దీనిపైన శిక్షణ తో పాటు పోటీలు నిర్వహించి భావితరాలకు మంచి సమాజాన్ని అందించే విధంగా కృషి చేస్తామ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, సంతోష్ కుమార్ శ్రీలత, శ్రీ విద్యా సురేందర్, సూర్యకుమారి, పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడపాలి

### -లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్

**సూర్య,లింగంపేట్**

రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడపాలని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ వాహనదారులకు సూచించారు.అయన మంగళవారం లింగంపేట్ మండలంలోని గోకుల్ చౌరస్తా ప్రాంతంలో రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడుపాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.వాహనాలను మితిమీరిన వేగంతో నడిపి విలువైన ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఖుర్ధు సర్పంచ్ ప్రత్యూష సాయిరాం గోకుల్,గ్రామ మాజీ సర్పంచ్ బండి రాజయ్య,గ్రామస్తులు,వాహనదారులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన బొల్లవర్తి శ్రీను కుమారుడు బొల్లవర్తి శ్రీశాంత్ పదవ తరగతి ఫలితాల్లో 2024 25 సంవత్సరానికి గాను అంక్సా పూర్ ఉన్నత పాఠశాల లో చదివి స్కూల్ టాపర్ గా నిలిచాడు. అంతేకాకుండా చదువు లో మంచి ప్రతిభను కనపరిచి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించాడు. దీనికి గాను పోచంపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి కి జ్ఞాపికను అంది ంచి శాలువులతో సన్మానించారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించి ప్రతిభను కనబరిచినట్లయితే గ్రామ అభివృద్ధి కమిటీ ఎప్పుడు సహాయ సహకారాలు అందించడానికి ప్రోత్సాహం ఇస్తామని ఈ సంద ర్భంగా తెలిపారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీశాంత్ గ్రామానికి పేరు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీశాంత్ ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం నర్సయ్య అలాలు రాము ,జంగిలి రంజిత్, కోమనుపల్లి నర్సయ్య, బండి సంజీవ్, సంటి ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు, సర్పంచ్ శాతాల వనిత రాజకుమార్, ఉపసర్పంచ్ వెంకట రాజా గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సమత, కారోబార్ సంజీవ్ తదితరులు ఉన్నారు.

## గ్రామస్థాయి అధికారులకు పాలకవర్గానికి సన్మానం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ సాతాల వనిత రాజకుమార్, ఉపసర్పంచ్ వెంకటరాజా గౌడ్, అలాగే వార్డు సభ్యుల ను శాలువలతో సన్మానించారు. అదేవిధంగా గ్రామస్థాయి అధికారులైన పంచాయతీ కార్యదర్శి సమత, కారోబార్ సంజీవ్, అంగన్వాడీ టీచర్ సుప్రియ, వి ఎల్ వో మౌనిక, ఆశ వర్కర్ చిన్నరాజు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బండి రాకేష్ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా విరు చేసిన సేవలను కొనియాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కేంద్ర వైద్య బృంద సభ్యురాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ బృంద సభ్యురాలు డాక్టర్ పర్వీన్ సుల్తానా సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే ఆస్పత్రి లోని ప్రతి రూమును పరిశీలించి, ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను నర్సింగ్ ఆఫీసర్ హరిత, కవిత, కుమారి లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మసీని సందర్శించి ఉపయోగిస్తున్న మందుల వివరాలని,,రేబిస్ వ్యాక్సిన్ నిలువలను అడిగి రిజిస్టర్ ప్రకారం స్టాకు ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ల్యాబ్ ను సందర్శించి ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి చేసే విధానం గురించి అడిగి రిజిస్టర్లన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించారు.. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా గ్రీనరీగా ఉంచినందుకు అటెండర్ లు ఆబి ద్ అలీ, శ్రావణ్, గంగవ్వ, లక్మవ్వలను అభినందించారు. అలాగే ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ దివ్యని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే ఆసుపత్రిని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి డిపిఓ పద్మ జ, ఎన్ సి వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ మౌనిక, అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎన్సిడి కోఆర్డినేటర్ సిద్ధి రామేశ్వర్, డిపిఎమ్ఓ జీవన్, పి హెచ్ ఎన్ రాణి, సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

## రేబిస్ టీకా పాము టీకాలు అందుబాటులో ఉంచాలి

### -సర్పంచ్ ధర్మతేజ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సర్పంచ్ ధర్మతేజ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది రిజిస్టర్లు, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలి ంచారు. అనంతరం వైద్యాధికారి శ్రీలేఖతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎల్లప్పుడూ రెబిస్ టీకా, పాముకాటుకు సంబంధించి టీకాలు తప్పనిసరిగా ఉంచాలని, నిత్యం సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి సూచించారు. నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రాథమిక చికిత్స చేసి వారికి సరిపడా మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు శివ యాదవ్, రాజు, సంతోష్, కాజా, కాశీరాం వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల దరఖాస్తు స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

### - ఎల్లారెడ్డిలో నాలుగు కౌంటర్లఏర్పాటు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం విడుదల కావడంతో మున్సిపల్ ఎన్నికలకు 12 వార్డులకు గాను , 4దరఖాస్తు ల స్వీకరణ కేంద్రాలను మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు మూడు వార్డులకు కలిపి ఒక దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వార్డుల వారీగా వివరాలు కార్యాలయం ఆవరణలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు

## నూతన పంచాయతీ భవనానికి భూమి పూజ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని బాణాపూర్ తాండలో మంగళవారం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి తాండ పెద్దల ఆధ్వర్యంలో భూమి పూజ చేసినట్లు తాండ సర్పంచ్ ధరవత్ పీర్ సింగ్ తెలిపారు.తండాలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం చేపట్టుటకు ముగ్గు పోసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సందీప్,తాండ ఉప సర్పంచ్ దేవి సింగ్,తాండ పెద్దలు వెంకట్రాం నాయక్,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## తరగతి గదుల నిర్మాణనికి పూర్వ విద్యార్థులు సహకారం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తరగతి గదులను పాఠశాల పూర్వ విద్యార్థులు నిర్మాణం చేసి ఇచ్చారు.శెట్పల్లి సంగారెడ్డి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2005-2006 పదవ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు పాఠశాలకు సరిపోను గదులు లేవని 60 వేల రూపాయల వ్యయంతో వారి జ్ఞాపకార్థం రేకుల షెడ్డు గదిని నిర్మాణం చేసి ఇవ్వడం జరిగిందని పూర్వ విద్యార్థులు కమ్మరి కిరణ్,మార్గం రాజు,సాయిబాబా,సంతోష్,ఆనంద్, బాబు తెలిపారు.రేకుల షెడ్డు నిర్మాణం చేసి ఇచ్చిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

## నూతన సర్పంచులకు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వారి సన్మానం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులకు మంగళవారం ఎల్లారెడ్డి శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ నాయిని శంకర్ శాలువలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ ఇన్సూరెన్స్ శాఖ అవగాహన కోసం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంఘాలు,పాలక సంస్థలతో సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగి శ్రీ మోహన్ జవాన్,నూతన సర్పంచ్,ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.